వియట్, అంబాసిడర్, స్టాండర్డు కార్టరలను పెంచరాదంటూ ప్రభుత్వం జారీ చేసిన ఉత్తరువు చెల్లదంటూ రాజ్యాంగంలోని 32 వ అర్టికలు క్రింద కార్టఉత్పత్తి వారు వజ్ఞాన మూడురిట్ దరఖాస్తులు తుంబారైనవి.

ఇదివరకటి విచారణలో సుప్రీంకోర్టు కార్టు ధరల పరిశీలనకు కమిషనును నియమించ వలసిందిగా ప్రభుత్వాన్ని ఆదేశించింది. దానిపై ప్రభుత్వం సర్జూపాండే కమిషనును నియమించింది. ఈ కమిషన్ నివేదికను కోర్టుకు అందజేసినది.

కమిషన్ నివేదికపై ఉభయ వజ్ఞాలను అఫిడవిట్లు దాఖలు చేయవలసిందిగా కోర్టు ఆదేశించినది ఉత్పత్తిదారులు అఫిడవిట్లు దాఖలుచేశారు. కాని కేంద్ర ప్రభుత్వం మరికొంత సమయం కావాలని నేడు అభ్యర్థించినది.

మేడ్చల్ ప్రాంతంలో సహాయకార్యక్రమాలకై సమితి విజ్ఞప్తి

మేడ్చల్, ఆగస్టు 23

మేడ్చల్ పంచాయతి సర్వసభ్య సమావేశము శ్రీ కె. వీరారెడ్డి అధ్యక్షతన జరిగినది.

సమితి ప్రాంతములో అనావృష్టివల్ల పంటలు పూర్తిగా దెబ్బ తిన్నాయనీ, దినకూలి లేక వ్యవసాయ కూలీలందరు బాధపడుచున్నారనీ సభ్యులు అన్నారు. కరువు నివారణచర్యలు ప్రతి గ్రామాని కొకటి తీసుకొని వ్యవసాయ కూలీలందరికి పని కల్పించాలని త్వరలో చౌక దుకాణములు గ్రామానికొకటి చొప్పున తెరవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తూ ఒక తీర్మానం ఆమోదించారు

పెద్దపూర

పెద్దపూర పంచాయతి సమితి సర్వసభ్య సమావేశం ఈ ప్రాంతంలో ఆహార పరిస్థితి గురించి ఇటీవల చర్చించింది

అనావృష్టి వలితంగా నీరు లేక వరి, జొన్నలు, సజ్జలు, వేరుసెనగ, పప్పు దినుసుల పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయని ఈ సమావేశంలో పత్రికలు చెప్పారు. పశువులకు గ్రాసం లభించడం లేదని, తాగడానికి నీరుకూడా లభించడం లేదనీ కూలీలకు పనులు లేవని సభ్యులు తెలియజేసారు

సమితి ప్రాంతంలో అన్ని గ్రామాలలో చౌక దుకాణాలు ప్రారంభించాలనీ, శిస్తు రెమిషన్ ఇవ్వాలని పేదలకు పని కల్పించడానికై రోడ నిర్మాణం ప్రారంభించాలనీ బావులు లోతుగా త్రవ్వించాలనీ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తూ ఈ సమావేశంలో ఒక తీర్మానం ఆమోదించారు.

దేవరకొండ

రాష్ట్ర రెవెన్యూమంత్రి శ్రీ తిమ్మారెడ్డి రెవెన్యూబోర్డు చతుర సభ్యుడు శ్రీ విఠల్ రావు ఇటీవల దేవరకొండ సందర్శించినప్పుడు స్థానికరైతులు ఆయనను కలుసుకొని ఈ ప్రాంతంలో కరవుపరిస్థితి ఏర్పడిన దృష్ట్యా సహాయక చర్యలు ప్రారంభించాలని ఆయనను కోరారు.

జగిత్యాల

జగిత్యాల పంచాయతీ సమితి సర్వసభ్య సమావేశంలో సమితి ప్రాంతంలో కరవు పరిస్థితి గురించి చర్చించారు అనావృష్టివల్ల చెరువులు కుంటలు, బావులు ఎండిపోయి నీరు లభించక పంటలు దెబ్బతిన్నందుకు పంచాయతీ సమితి ఆందోళన వ్యక్తం చేసింది

సమితి ప్రాంతంలో చౌకధరకు ఆహార ధాన్యాల విక్రయానికై దుకాణాలు ప్రారంభించాలనీ, బావులు మరింత లోతుగా త్రవ్వించాలనీ, శిస్తు రెమిషన్ ఇవ్వాలనీ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తూ తీర్మానం ఆమోదించారు.

చేకుమట్ల విద్యార్థి సంఘ ఎన్నికలు

(ఆంధ్రభూమి విలేకరి)

సూర్యాపేట ఆగస్టు 23

చేకుమట్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి సంఘ ఎన్నికలు శ్రీ బి. కృష్ణమూర్తి ప్రధానోపాధ్యాయులు గత వారంలో నిర్వహించారు ఈ దిగువ విద్యార్థులు 1971-72 సంఘ సభ్యులుగా ఎన్నికైనారు

శ్రీ వి. రామారావు అధ్యక్షులు, శ్రీ యం. ఎ. హమీద్ కార్యదర్శి శ్రీ బి. వెంకయ్య ఇంగ్లీషు కార్యదర్శి కుమారి వి. పద్మజ బాలికల విభాగ శ్రీ యిం. సోమిరెడ్డి ఉప కార్యదర్శి శ్రీ కె. సాంబిరెడ్డి తెలుగు కార్యదర్శి, శ్రీ రాంరెడ్డి హిందీ కార్యదర్శి, శ్రీ టి. రాజశిద్దయ్య లైబ్రరీ కార్యదర్శి, శ్రీ కె. పాపయ్య గేమ్సు కార్యదర్శి, శ్రీ టి. నాగభూషణరావు సాంస్కృతిక కార్యదర్శిగా ఎన్నికైనారు

దుకాణాలను రాత్రి 8-30 గంటలకు మూసివేయాలని విజ్ఞప్తి

హైదరాబాద్, ఆగస్టు 23

దుకాణాలను ఖచ్చితంగా రాత్రి 8-30 గంటలకు మూసివేయాలని కార్మిక హోం వ్యవహారాల ప్రభుత్వ శాఖ గడిచిన నెల 20వ తేదీనాడు జి. ఓ. జారీ చేసినప్పటికి జంటనగరాలలో దుకాణ యజమానులు దుకాణాలను రాత్రి 10 గంటల వరకు తెరచి ఉంచుతున్నారని ఈమధ్యనైనా దుకాణాలను రాత్రి 8-30 గంటలకే మూసివేయాలని కార్మిక శాఖ వారు ఇందుకు తగిన చర్య తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్ గుమాస్తా సమాఖ్య అధ్యక్షుడు శ్రీ పి. వాసుదేవ్ ఒక పత్రికా ప్రకటనలో కోరారు

సివిల్ సర్జన్ల వార్షిక సమావేశం వాయిదా

హైదరాబాద్ ఆగస్టు 23

సివిల్ సర్జన్ల అసోసియేషన్ వార్షిక సమావేశం ఈ నెల 29 వ తేదీనాడు జరగవలసిన సమావేశం ఎప్పుడు జరిగేదీ తర్వాత ప్రకటిస్తారని కార్యదర్శి డాక్టర్ వి. తిరుమలరావు తెల్పుతున్నారు.

పార్టీ పార్టీకి రాజీనామా

(ఆంధ్రభూమి విలేకరి)

సూర్యాపేట ఆగస్టు 23

శ్రీ మండి సేనారెడ్డి ఆగస్టు 1971 నుండి మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేసినట్లు తాను 1962 నుండి 1964 వరకు భారత కమ్యూనిస్టు పార్టీ సభ్యుడుగా 1964 నుండి మార్క్సిస్టు పార్టీ సభ్యుడుగా పనిచేసినట్లు తెలియ చేసారు

కుటుంబ ప్లేస్మెంట్ పథకం పట్ల కార్మికుల ఆసక్తి

ప్రెసిడెంట్ ఫండ్ ప్రాంతీయ కమిషనర్ శివశంకర రెడ్డి వివరణ

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 23

పారిశ్రామిక, వాణిజ్య సంస్థలలో పని చేసూ అకాలమరణం చెందే కార్మికుల కుటుంబాలకు దీర్ఘకాలిక రక్షణకై ఉద్దేశించిన కుటుంబప్లేస్మెంట్ పథకం రాష్ట్రంలో ప్రోత్సాహకరంగా అమలు జరుగుతున్నదని ప్రావిడెంట్ ఫండ్ ప్రాంతీయ కమిషనర్ శ్రీ వై. శివశంకరరెడ్డి నేడు చెప్పారు.

ఈ పథకానికి కార్మికులు తమ అభిమానాన్ని తెలియచేసే కాలవ్యవధిని ఈ నెలాఖరువరకూ పొడిగించామని ఆయన అన్నారు.

ఈ సంవత్సరం మార్చి1నుండి ప్రావిడెంట్ ఫండ్ చట్ట పరిధిలోనికి వచ్చిన కార్మికులందరికీ ఈ పథకం తప్పనిసరిగా వర్తించేస్తారు మార్చి1కు ముందే ప్రావిడెంట్ ఫండ్ చట్టం అమలు జరుపుతున్న కార్మికులు ఈ పథకం అమలు విషయమై ఈ నెలాఖరులోగా తమ అభిమతాన్ని తెలియజేయగల వేలున్నది

ఈ పథకంనుండి మినహాయించిన 72 పరిశ్రమల్లోనూ 23 ఫ్యాక్టరీలలోని కార్మికులు 91శాతం ఈ పథకం తమకు అమలు జరపాలని కోరారనీ, మినహాయింపు పొందని మొత్తం 3018 పారిశ్రామిక, వాణిజ్య సంస్థలలోను 380 సంస్థలలోని 78శాతం కార్మికులు ఈ పథకం అమలును కోరారనీ శ్రీ శివశంకరరెడ్డి చెప్పారు

కొంతకాలం మాత్రమే పనిచేసే పరిశ్రమల కార్మికులు ఈ పథకాలలో చేరటానికి ఈ నెలాఖరువరకూ పెట్టిన గడువుపొందనీ. ఈ కార్మికుల ప్రయోజనానికై ఈ గడువు పొడిగించాలని ప్రావిడెంట్ ఫండ్ ప్రాంతీయ కార్యాలయం ఢిల్లీలోని ప్రధాన కార్యాలయానికి విజ్ఞప్తి చేసిందనీ ఆయన చెప్పారు

రాష్ట్రంలో ప్రావిడెంట్ ఫండ్ పనూళ్లు ఇతర రాష్ట్రాలకంటే సంతృప్తికరంగానే ఉన్నాయనీ, గత సంవత్సరం సెప్టెంబరునాటికి దేశం మొత్తంమీద ప్రావిడెంట్ ఫండ్ బకాయిలు 16 కోట్లుండగా రాష్ట్రంలోని బకాయి 44 లక్షలు మాత్రమేఉందనీ శ్రీ శివశంకరరెడ్డి చెప్పారు.

ప్రధానిని బలపరచాలని హిందూ మహాసభ అధ్యక్షుని సలహా

పూనా, ఆగస్టు 23 (పి.టి.ఐ)

అఖండ హిందుస్తాన్ స్థాపనకై ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధిని దేశ ప్రజలు బలపరచాలనిదేశ ప్రజలు బలపరచాలని హిందూమహాసభ అధ్యక్షులు పండిత్ బ్రజ్ నారాయణ్ బజేశ్ విజ్ఞప్తి చేశారు

పూనా కంటోన్మెంటులో విన్న బహిరంగసభలో ప్రసంగిస్తూ తమ పార్టీబంగ్లాదేశ్ గుర్తింపునకు వ్యతిరేకి అని బంగ్లాదేశ్‌ను గుర్తించేబదులు భారత ప్రభుత్వం సైన్యాలను పంపి బంగ్లా కాందిశీకుల పునరావాసానికై అవసర పరిస్థితులను కల్పించాలని ఆయన కోరారు.

పాకిస్తాన్‌కు సహాయం ఆపాలని ప్రపంచదేశాలకు మేధావుల విజ్ఞప్తి

న్యూఢిల్లీ ఆగస్టు 23 (యు ఎన్ ఐ)

తూర్పు బెంగాల్‌లో పరిస్థితి పరిష్కారమయ్యే వరకు పాకిస్తాన్‌కు ఎట్టి సహాయం ఇవ్వరాదని అంతవరకు అన్ని రకాల సహాయం ఆపివేయాలని మేధావులు పండితులు, రాజ్యాంగ పేతల అంతర్జాతీయ మహాసభ ప్రపంచంలోని అన్ని దేశాలకు విజ్ఞప్తి చేసింది లోండన్‌లో ఇటీవల జరిగిన ఈ మహాసభ ఛైర్మన్ జారీ చేసిన సంయుక్త ప్రకటనలో పైవిధంగా విజ్ఞప్తి చేసారు

బంగ్లాదేశ్ ప్రతినిధులు ఈ సంయుక్త ప్రకటనపై సంతకం చేసారు

పేర్ ముజీబుర్ రహ్మాన్ పాలనపట్ల దగ్గర్లు గైకొనాలని కూడా ఈ మహాసభ దేశాలకు విజ్ఞప్తిచేశారు

అమెరికా ప్రభుత్వం పాకిస్తాన్‌కు సైనిక సహాయం అందించడంద్వారా తూర్పుబెంగాల్‌లో మారణకాండను పోత్సహిస్తున్నదని విమర్శించారు ఈ మహాసభలో పాల్గొన్న తొమ్మిదిమంది అమెరికన్ ప్రముఖులు వేరుగా ఒక పత్రికా ప్రకటన జారీ చేసారు

హరిజనుల ఇళ్లకు పన్ను మినహాయింపు

ప్రభుత్వం పరిశీలిస్తున్నట్లు ముఖ్యమంత్రి ప్రకటన

హైదరాబాద్, ఆగస్టు 23 (పి టి ఐ)

హరిజనుల ఇళ్లకు ఇంటి పన్నును మినహాయించే విషయం రాష్ట్ర ప్రభుత్వం పరిశీలనలో ఉన్నది స్వీయ ఉపాధిలో ఉన్న వ్యక్తులకు ఋణాలు ఇచ్చే ప్రతిపాదనకూడా ప్రభుత్వ పరిశీలనలో ఉన్నది

గత గురువారంనాడు కరీంనగరులో జరిగిన షెడ్యూలు కులాల తగల, వెనుకబడినవర్గాల మహానభలో ప్రసంగిస్తూ ముఖ్యమంత్రి శ్రీ జానారెడ్డి ఈ విషయం ప్రకటించారు

ప్రిన్సిపాల్ కార్యాలయం

మెడికల్ సైన్సుల ఇనిస్టిట్యూట్
ఉస్మానియా మెడికల్ కాలేజి
రెసిడెన్సీ, హైదరాబాద్-1 (ఆంధ్ర)

ప్రకటన

ఆంధ్రప్రదేశ్, హైదరాబాద్, ఉస్మానియా మెడికల్ కాలేజి మెడికల్ సైన్సుల ఇనిస్టిట్యూట్‌లో లేని రోటరి టెక్నీషియన్స్ ట్రయినింగ్ కోర్సు లేబరోటరీలో ప్రవేశమునకు దరఖాస్తులుకోరుచున్నారు. బోధన, శిక్షణ గడువు కోర్సు ప్రారంభం నుంచి ఒక క్యాలండర్ సంవత్సరంవరకు వుండును. శిక్షణ కాలంలో అభ్యర్థులకు స్టయిపండ్ యివ్వబడదు కోర్సు విజయవంతంగా పూర్తిచేసిన తర్వాత 5సంవత్సరాల కాలం ప్రభుత్వంలో సర్వీసు చేయుటకుగాను రు 600/- బాండు వ్రాసియివ్వవలెను. మరియు అభ్యర్థి శిక్షణ నుండి తొలగించిన లేదా రాజీనామా చేసిన పక్షంలో పేర్కొన్న ప్రకారం పూర్తి లేక కొంతవైకం కైయిమ్ చేయుటకు ప్రభుత్వంవారు హక్కుకలిగి వున్నారు. ఈ సర్వీసు సివిల్ లేదా మిలిటరీలో వుంటుంది. ఈ కోర్సులో ప్రవేశమునకు కావలసిన కనీస విద్యాయోగ్యతలు దిగువ తెల్పబడినవి:-

(1) పియు సి. లో ఉత్తీర్ణత (బయాలజికల్ సైన్సులు) లేదా ప్రభుత్వంచే గుర్తించిన ఏదైన యూనివర్సిటి లేదా బోర్డుచే నిర్వహించిన సమానమైన పరీక్ష లేదా

(2 ఆమోదించిన సంస్థనుండి లేబరోటరి ఎటెండెంట్స్ శిక్షణ సర్టిఫికెట్‌తో మెట్రిక్యులేషన్ మరియు యోగ్యతా పరీక్ష తర్వాత మెడికల్ కాలేజి లేదా అస్పత్రి లేబరొటరిలో 2సంవత్సరాల అనుభవం.

కోర్సు చివరలో, అభ్యర్థులు వ్రాత మరియు ప్రాక్టికల్ పరీక్షకు హాజరు కావలెను గెలుపొందిన వారికి సర్టిఫికెట్ యివ్వబడును

నిర్ణీత పారంలో దరఖాస్తులు ప్రిన్సిపాల్, మెడికల్ సైన్సుల ఇన్‌స్టిట్యూట్, ఉస్మానియా మెడికల్ కాలేజి (పాథాలజీ శాఖ) రెసిడెన్సీ, హైదరాబాద్ నుండి రు 1/- చెల్లించి పొంది పూర్తి చేసి దానితో పాటు న్యూల్ లివింగ్ సర్టిఫికెట్‌తో 6-9-71 తేదీ లోపు అందజేయ వలెను అభ్యర్థులు తమ స్వంత ఖర్చుపైన హైదరాబాద్ ఉస్మానియా మెడికల్ కాలేజి: మెడికల్ సైన్సుల ఇన్‌స్టిట్యూట్‌లో 13-9-71 తేదీ మధ్యాహ్నం 3-30 కు ఇంటర్వ్యూకు హాజరు కావలెను కోర్సు బోధన 26-9-71 నుండి ప్రారంభమగును ఎన్నికైన అభ్యర్థుల జాబితా 20-9-71 తేదీన పైన పేర్కొన్న మెడికల్ సైన్సు ఇన్‌స్టిట్యూట్ నోటీసు బోర్డుపై వుంచబడును కోర్సుకు ఎన్నికైన అభ్యర్థులు నిర్ణీత సమయంలో హాజరు కాని పక్షంలో అర్హులవారి పేరు తీసివేసి రిజర్వు జాబితాలో నుండి ఒక అభ్యర్థి పేరు ఎన్నిక చేయబడును.

(సం) హరీష్‌చంద్ర,
ప్రిన్సిపాల్.

DIPR: 324

భువనగిరి కో-ఆపరేటివ్ మార్కెటింగ్ సొసైటి లి.,

ప్రకటన

ఇందు మూలముగా సమస్త వాటాదారులకు తెలియపరచడమేమనగా ఈ సంఘము యొక్క 1970-71 సంవత్సరపు సంబంధించిన సాధారణ మహాసభ ది 28-9-1971 న జరుపుటకు నిర్ణయించ బడినది అందులో సంఘ వ్యవహారములు నివేదిక సమర్పించబడును. సంఘ వ్యవహారములు గురించి ప్రతిపాదనలు పంపదలచినవారు పంపగా తేది నుండి 10 దినములలో సంఘ కార్యదర్శి వద్దకు పంపగలరు రాబడిన ప్రతిపాదనలు బజటాలో చేర్చి మహాసభ జరుపు సమయము (15) దినములకు ముందు తెలియచేయబడును

ఇట్లు
కార్యనిర్వహణాధికారి పక్షమున
ఎం. ఎ. సులోచన,
కార్యదర్శి

(R-4955)

ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వము అటవీ శాఖ

సామిల్ డివిజన్ - ఉన్నారము

వేలము ప్రకటన

ఈదిగువ నుదహరించబడిన కలప మరియు సెజు లాట్లు అటవీ శాఖాధికారి సామిల్ డివిజన్ ఉన్నారము జిల్లా, ఆదిలాబాదు లేక వారిచే నియమింపబడిన ఇతర అధికారిచే గాని తేది 30-8-1971 ఉదయము 11 గంటలకు మరియు అవసరమైన ఆ మరుసటిరోజు ఉన్నారము విక్రయ డిపోనందు బహిరంగముగా వేలము వేసి విక్రయింపబడును

డిపో పేరు	కలప వివరము	సుమారు మంజూరమైనదిగా	వివరములు
ప్రభుత్వ కలపడిపో ఉన్నారము జిల్లా: ఆదిలాబాదు	1. టేకు దూలములు 2. టేకు స్లీపరులు 3. టేకు రీవర్సు	1200 పుణజపుమీటర్లు 100 " "	ఈ రకం లాట్లు వారిగా అమ్మబడును

అమ్మకము వరతులు మరియు ఇతర వివరములకు అటవీశాఖాధికారి సామిల్ డివిజన్ ఉన్నారము లేక అటవీ క్షేత్రాధికారి వికయడిపోగారిని సంప్రదించవలెను

జి. శంకరరావు,
అటవీ శాఖాధికారి, సామిల్ డివిజన్
ఉన్నారము

D.I.R.R.-390)

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ అటవిశాఖ

మహబూబాబాద్ డివిజన్

వేలము నోటీసు

ఇందు మూలముగా సమస్త ప్రజలకు తెలియ జేయునది ఏమనగా నర్కారు జప్తుచేసిన మంచి పరిమాణము మరియు సీజ్డ్ చేకుకట్టె సుమారు 8,500 Cft. (240.00 cum.) కలవి మహబూబాబాద్ డివిజను యొక్క అన్ని రేంజి కార్యాలయము ఆవరణలో ఉదయము 10 గంటలకు దిగువ చూపిన తేదీ మరియు స్థలములలో బహిరంగముగా వేలము వేయబడును

అమ్మబడు చేకు కట్టెవివరములు ఆయా రేంజి కార్యాలయములలో తనిఖీ చేసి, లేక పోస్టు ద్వారా తెల్పుకొనవచ్చును

సీరియల్ నెం	వేలము జరుగు స్థలము	అందాజా పరిమాణము	వేలము వేయు తేదీ
1.	నర్సంపేట	3,000 Cft. (84.96 cum.)	27-8-1971
2	గూడూరు	1,500 Cft. (42.48 cum.)	28-8-1971
3	కేసముద్రం	1,500 Cft. (42.48 cum.)	30-8-1971
4	మహబూబాబాద్	2,500 Cft. (70.80 cum.)	31-8-1971

జిల్లా అటవిశాఖాధికారి
మహబూబాబాద్

(DIPR: 391)

జర్మన్ ఎకడమిక్ ఎక్ఛేంజి సర్వీసు (పశ్చిమ జర్మనీ)

ఫెలోషిప్స్ - 1972

పశ్చిమ జర్మనీతోసహా జర్మన్ ఫెడరల్ రిపబ్లిక్‌లో ఎడ్వాన్స్‌డ్ స్టడీస్, రిసర్చ్ చేసికి జర్మనీ ఫెడరల్ రిపబ్లిక్ జర్మన్ ఎకడమిక్ ఎక్ఛేంజి సర్వీసుచే 1972 ఫెలోషిప్పులు యిచ్చుటకుగాను సిక్కిమ్ సహిత్తు నుంచి, ఇండియాలోని భారతీయుల నుండి దరఖాస్తులు కోరబడుచున్నవి.

సబ్జెక్టు రంగములు:

(1) మెడిసిన్స్ మరియు స్పోర్ట్స్ మెడిసిన్‌తోసహా మెడిసిన్ (గైనకాలజీ ఇంటర్నల్ మెడిసిన్, లంగ్స్ సర్జరీతోసహా సర్జరీ, డెంటిస్ట్రీ, కాస్మెటిక్ సర్జరీ, ఎనస్థీషియాలజీ, ఫిజికల్ మెడిసిన్, యురోలాజి పీడియాట్రిక్స్ స్కూల్‌లో సర్జరీ ఫిజికల్ థెరపీ, ఆక్యుపేషనల్ థెరపీ మాత్రమే) మెడికల్ రిసర్చ్ ఇన్‌స్టిట్యూట్స్, కాలేజిల సాథ్ ఫ్యాకల్టీకు మాత్రమే)

(2) పరసిటాలజి మరియు హెల్మింథాలజీతో సహా ఎగ్జిక్యూటివ్, వెటరినరీ సైన్సు (ఎగ్జిక్యూటివ్ రిసర్చ్ ఇన్‌స్టిట్యూట్స్, యూనివర్సిటీలు, హెల్త్ రిసర్చ్, ఎడ్మినిస్ట్రేటివ్ ఇన్‌స్టిట్యూట్లకు మాత్రమే).

(3) ఇంజనీరింగ్, టెక్నాలజి, ఆర్కిటెక్చర్ (ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజి మరియు ఇతర జాతీయ ప్రాధాన్యతగల సంస్థలకు మరియు యూనివర్సిటీలలో రిసర్చ్ టాటా ఇనిస్టిట్యూట్ మరియు ఇండియన్ అటామిక్ రిసర్చ్ సెంటర్, టెక్నికల్ ఇంజనీరింగ్ కోర్సులు నిర్వహించు యూనివర్సిటీలకు కూడా గలవు)

గడువు: 1972 అక్టోబర్ నుండి ఒక సంవత్సరం విస్తరావకాశంతో ఫెలోషిప్ గడువు రెండునుండి ఆరు మాసాల తర్వాతనిర్ణయించబడుతుంది జర్మన్ లాంగ్వేజ్ కోర్సు మ్యూనిచ్‌గోయట్ ఇన్‌స్టిట్యూట్‌చే నిర్వహింపబడును

విలువ: ఈ ఫెలోషిప్‌లు రానుపోను ఖర్చులు కలిగి వుంటాయి నిర్వహణ అలవెన్సు డిఎమ్ 600 నుండి డిఎమ్ 600 వరకు లేదా గలదు (ప్రమాణం రు. 1,200/- నుండి 1,600/- వరకు) మరియు ఇతర అలవెన్సులు-

అర్హత నబంధనలు:-

కనీస విద్యా యోగ్యతలు.-

(1 మెడిసిన్: మాస్టర్స్, బ్యాచ్‌లర్స్ స్థాయిలో మొదటి తరగతి మాస్టర్స్ డిగ్రీ

(2) డెంటిస్ట్రీ:- మాస్టర్ బ్యాచ్‌లర్స్ స్థాయిలో మొదటి తరగతితో డెంటిస్ట్రీతో మాస్టర్స్ డిగ్రీ లేదా డెనడసీలో పోస్టుగ్రాడ్యుయేట్ డిప్లమాతో డెంటిస్ట్రీలో బ్యాచ్‌లర్స్ మొదటి తరగతి

(3) స్పోర్ట్స్ మెడిసిన్;- మెడికోవలెనె (ఫిజియాలజీలో పోస్టు గ్రాడ్యుయేట్ డిగ్రీ)

(4) ఇతర అన్ని సబ్జెక్టులకు:- మాస్టర్స్, బ్యాచ్‌లర్స్ స్థాయిలో మొదటి తరగతిలో సంబంధించిన సబ్జెక్టులలో మాస్టర్స్ డిగ్రీ.

పైన పేర్కొన్న యోగ్యతలతోపాటు విద్యాయోగ్యతలు పొందిన తర్వాత వృత్తిలో కనీసం రెండు సంవత్సరాల అనుభవం కలిగి వుండవలెను.

(2) స్వదేశీయులు అయినవారు మాత్రమే అర్హులు స్వదేశీ కానివారు దరఖాస్తు పంపనవసరంలేదు

వయోపరిమితి: 1972 జనవరి 1వ తేదీకి 32 సం.లోపు వయస్సు వుండవలెను.

దరఖాస్తుఫారాలకు రిక్విజిషన్లు పంపవలసిన ఆఖరుతేది 15-9-1971.

పూర్తిచేసిన దరఖాస్తులు తీసుకొనుటకు ఆఖరు తేది 30-9-1971.

దరఖాస్తు ఫారాలు, ఇతర వివరాలకు స్టాంపులులేని స్వంత అడ్రసు కవరు (28 సెమీ×10 సెమీ) జతపరచి కవరుపైన "జర్మన్ ఎకడమిక్ ఎక్ఛేంజి సర్వీసు ఫెలోషిప్స్ 1972" అని వ్రాసి: ఎడ్యుకేషన్ సొసైటి సంక్షేమ వంతితత్వశాఖ సెక్షన్ ఇ ఎస్ 4 రూమ్ నెం 617వింగ్ 'బి' శాస్త్రి భవన్ డాక్టర్: రాజేంద్రప్రసాద్‌రోడ్, న్యూఢిల్లీ-1 కి పంపవలెను.

davp-71/188

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

చిట్ టెండర్ నోటీస్ నెం: ICH/6/71

నీలు వేసిన టెండరు, రిజిస్టరు అయిన కంట్రాక్టర్లు మరియు పర్మిట్ల నుండి ఈ దిగువ చూపబడిన పనులకు, వాటి కెదురుగా చూపబడిన తేదీలలో సాయంత్రము 3-30 గంటల వరకు నూపరింటెండింగ్ ఇంజనీరు ఇన్వెస్టిగేషన్ సర్కిలు ఖైరతాబాద్, హైదరాబాద్ వారిచే కోరబడుచున్నది. అదే రోజు సాయంత్రము 4-00 గంటలకు టెండరు తెరువబడును. కంట్రాక్టరు లేక వారిచే నియమింపబడిన ప్రతినిధులు అనుమతింపబడుదురు

క్రమ సంఖ్య	పని వివరము	టెండరు నమూనా	ధరావతు మొత్తము 2 1/2%	అడ్వాన్స్ కాంట్రాక్టు సర్టిఫికెట్	పూర్తి చేయు కాలము	టెండరు డాక్యుమెంట్ ఖరీదు చెల్లు చేయుతేది	పనిరద్దు	టెండర్ డాక్యుమెంట్ అమ్మకపు తేది	టెండరు డాక్యుమెంట్ దరఖాస్తు అందజేయు తేది	టెండరు తెరువబడు తేది
1	జాతీయ రహదారి నెం 9 హైదరాబాద్ విజయవాడ రోడు (మైలు 94/7 నుండి 96/3, కి మీ 162-66 నుండి 168-46 వరకు మధ్య రోడ్డు వేయుట	జి	రూ. 5000/-	7 1/2% డిపాజిట్ మరియు రోడ్ కాంట్రాక్టర్ అర్హతను	10 నెలలు	రూ 1-50	15-9-71	9-9-71 నుండి 10-9-71	4-9-71	మొదటి తరగతి నుండి మూడవతరగతి

టెండరు డాక్యుమెంట్లు ఫారము మరియు స్పెసిఫికేషనులతో సహా, పైన చూపబడిన తేదీలలో ఈ క్రింది సంతకము చేసినవారి ఆఫీసు నుండి పొందవచ్చును.

నోటు:- 1 టెండరు డాక్యుమెంట్లు ఖరీదు, స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్ మరియు బాంచీలలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, సేవ్వల్ ప్రొవిసి డివిజన్ నూర్యాపేటవారి పేరన "యు రెమి టెన్సెస్- క్యాప్ రెమి టెన్సెస్- III అదర్ రెమి టెన్సెస్-ఐటమ్ అథ్రసబుల్ పి రబ్బు డ ఆఫీసు "సి" హెడ్ ఆఫ్ అక్కౌంటుపైన చెల్లించవలయును. ఆ చాలానును దరఖాస్తుతో జతపరచవలయును

2. దరావతు సొమ్మును, ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు సేవ్వల్ ప్రొవిసి డివిజన్, నూర్యాపేట వారి పేరన "టి డిపాజిట్సు అండ్ అడ్వాన్సు హెల్డు II డిపాజిట్సు నాట్ బేరింగ్ ఇంటరెస్టు రెవిన్యు డిపాజిట్సు" హెడ్ ఆఫ్ అక్కౌంటుపైన చెల్లించవలయును.

3 టెండరు డాక్యుమెంట ఖరీదు ఏ పరిస్థితులలోను వాపసు ఇవ్వబడదు

4 టెండరు చెక్కులు పోస్టు ద్వారా పంపబడవు.

5 ఏ కారణము లేకుండ ఏ టెండరునైనను తిరస్కరించు అధికారము ఈ క్రింద సంతకము చేసినవారు కలిగియున్నారు

6. ఇతర వివరములు ఈ ఆఫీసు నుండి పొందవచ్చును

యల్. జె రెడ్డి
సూపరింటెండింగ్ ఇంజనీరు, ఆర్ అండ్ బి
ఇన్వెస్టిగేషన్ సర్కిల్
హైదరాబాద్ ఎ.పి.

(DIPR: 384)

వ్యాపార సరళి

ఉస్మాన్‌గంజ్ ధరలు

మెసర్స్ కె. జయప్రకాశ్‌రామ్ అండ్ కంపెనీ

23.8.71

తెల్లజొన్నలు	115-00	124-00
చవ్వ	105-00	115-00
పచ్చ "	100-00	103-00
పసుపు	160-00	195-00
కందులు	130-00	145-00
ఎర్రకందులుచిన్నవి	115-00	125-00
పెసలు	125-00	133-00
మినుములు	160-00	180-00
శనగలు	115-00	120-00
ఉలవలు	95-00	97-00
బెల్లము	135-00	140-00
నజ్జలు	80-00	85-00
తెదలు	40-00	75-80
మక్కజొన్నలు	80-00	82-00
మిర్చి	430-00	500-00
చింతపండు	90-00	150-00
ఎల్లిగడ్డ	90-00	110-00
ఉల్లిగడ్డ	25-00	37-00
గోధుమలు	110-00	120-00
కుసుమలు	125-00	130-00
నువ్వులు	250-00	290-00
ఇలాతి వలుకలుచిన్నవి	—	—
పెద్దవి	228-00	230-00
అముదాలు	150-00	152-00
పెద్ద కంది పప్పు	190-00	200-00
చిన్న కందిపప్పు	170-00	185-00
మినప పప్పు	280-00	286-00
పెసర పప్పు	170-00	176-00
శనగ పప్పు	134-00	138-00
నిరిశనగపప్పు	180-00	185-00

తెలంగాణ సమస్యపై పరిశీలనకు వచ్చిన దూత ఢిల్లీ పయనం

హైదరాబాద్ ఆగస్టు 23 (యు.ఎన్.ఐ)

గత రెండు రోజులుగా నగరంలో ఉన్న కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ ఉప నాయకుడు శ్రీ వి. జి. కులకర్ణి నిన్న సాయంత్రం తిరిగి ఢిల్లీ వెళ్లారు

ఆయన ఇక్కడ ఆంధ్ర, తెలంగాణా నాయకులతో జరిపిన చర్చల సారాంశం గురించి ప్రధానికి వివరిస్తారని భావిస్తున్నారు

రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి అధికార కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ వి. సత్యారెడ్డి, తెలంగాణా ప్రాంతీయ సంహూధ్యక్షుడు శ్రీ జె చొక్కారావు తెలంగాణా ప్రజాసమితి అధ్యక్షుడు డాక్టర్ చెన్నారెడ్డి రాష్ట్ర విధాననభలో పక్షనేత వాయకుడు శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి రాజ్యసభలో పక్షసమితి నాయకుడు శ్రీ పి. వి. రాజు, తదితరులతో తెలంగాణా సమస్యపై శ్రీ కులకర్ణి చర్చలు జరిపారు.

శ్రీ కులకర్ణి పై నాయకుల అభిప్రాయాలను విన్నారే తప్ప, తెలంగాణా సమస్య పరిష్కారానికి కేంద్రం గైకొనబోయే చర్యగురించి ఆయన ఏ మాత్రం వెల్లడి చేయలేదని తెలుస్తున్నది

శ్రీ కులకర్ణి ఇక్కడ నాయకులతో జరిపిన మంతనాలకు కొంత ప్రాముఖ్యత ఉన్నదనీ. ప్రధానికి ఆయన చేసే సూచనలు తెలంగాణా సమస్య పరిష్కారానికి కేంద్రం గైకొనబోయే చర్యలకు దారితీయగలవనీ రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు.

నిన్న ఇక్కడ జరిగిన పక్షసమితి కార్యవర్గ సమావేశంలో డాక్టర్ చెన్నారెడ్డి తెలంగాణా సమస్యపై తాను ఢిల్లీలో జరిపిన చర్చల సారాంశాన్ని వివరించినప్పటికీ ఈ విషయంలో ఎట్టి తీర్మానాన్ని ఆమోదించలేదు

ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి తెలంగాణా సమస్య పరిష్కారానికి ఏదో ఒక చర్య గైకొంటు దన్న ఆశతో నే పక్షసమితి ఈ విషయంలో ఎట్టి తీర్మానం ఆమోదించలేదని భావించవచ్చు.

సైన్యం కోసం రక్తదానానికై యాహ్యా విజ్ఞప్తి

న్యూఢిల్లీ ఆగస్టు 23 (పి టి ఐ

ముక్తివాహిని సైనికులు విజృంభించి పాక్ సైనికులను హతమార్చడం పెద్ద ఎత్తు పెరిగిపోవడంతో పాక్ సైన్యానికి 'రక్తం కొరత ఏర్పడినది రక్తదానం కోసం విస్తృతంగా ఉద్యమం త్వరలో ప్రారంభం కానున్నట్టు తెలుస్తున్నది

సైనికుల అమూల్యమైన ప్రాణరక్షణకు స్వచ్ఛందంగా రక్తదానం చెయ్యవలసిన ప్రాధాన్యతను నొక్కి వక్కానటు పాకిస్తాన్ రేడియో వక్కటించినది ఎలాంటి పరిస్థితి వచ్చినా తట్టుకోవడానికి జాతీయ అత్యవసర పరిస్థితిలో పనికిరావడానికి రక్తం నిలవలు సరిపడినంతగా ఉండవలసిన ఆవశ్యకతను కూడా అయన వివరించారు

గత ఆదివారంనాడు 'రక్తదానం'పై లాహోరులో జరిగిన సెమినార్‌కు సందేశం పంపిస్తూ యాహ్యాఖాన్ పై విధంగా చెప్పారు ఈ సెమినార్‌ను అఖిల పాకిస్తాన్ రక్తదాతల సంఘం ఏర్పాటు చేసింది

ఉపాధికల్పన పనులు చేపట్టేందుకు గ్రామ పంచాయతీలకు అనుమతి

వరంగల్ జిల్లా కలెక్టర్ వెల్లడి

వరంగల్, ఆగస్టు 23 పి.టి ఐ

వరంగల్ జిల్లా గ్రామాలలో గ్రామ పంచాయితీలు ఉపాధికల్పన కార్యక్రమాలను చేపట్టేందుకు అనుమతించినట్టు జిల్లా కలెక్టర్ శ్రీ మహమ్మదీ మహమూదలీ నిన్న ఇక్కడ చెప్పారు

ఐదు వేల రూపాయల అంతకన్న ఎక్కువ ఆదాయంగల పంచాయితీలు ఐదువందల రూపాయల మేరకు స్థానిక పనులకు ఉపాధికల్పన కార్యక్రమాలు చేపట్టవచ్చునని ఆయన అన్నారు.

వ్యవసాయకూలీలకు పని కల్పించవలసిందని భూకామందులకు పెద్ద రైతులను ఆయన కోరారు.

మరిపెడ మండలిలో జరిగిన సర్పంచుల సమావేశంలో పసంగిస్తూ శ్రీ మహమదలీ పై విషయం తెలిపారు.

నేడు జూలాజికల్ పార్కుకు ప్రత్యేక బస్సులు

హైదరాబాదు, ఆగస్టు 23

సెలవురోజు అయినందువల్ల సహజూలాజికల్ పార్కుకు ఆర్.టి.సి వారు 24వ తేదీన ప్రత్యేక బస్సులు నడుపుతారు. ఈ బస్సులు నికిందరాబాద్ స్టేషన్, బోలారం మౌలాలీ ఆర్ టి సి చౌరస్తా, చిక్కడపల్లి రెసిడెన్సీ, విజయనగర్ కాలనీ, మెహదీపట్నం టిబ్బాన్ మలక్ పేట, దిల్‌సుఖ్‌నగర్ సైదాబాద్ కాలనీ, నానల్ నగర్, సంజీవరెడ్డినగర్, పి.డి.నాథ్ బిల్డింగ్స్ నీరావంమండిల నుండి బయలుదేరుతాయి

బందరులో హైకో విక్రయశాల ప్రారంభం

హైదరాబాద్, ఆగస్టు 23

ది హైదరాబాద్ కేంద్ర చేనేత సహకార సంఘం లిమిటెడ్ వారి 80వ బ్రాంచీని బందరులో మునిసిపల్ చైర్మన్ ఇటీవల ప్రారంభించారు.

శ్రీ వినాయకచవితి
పండుగ సందర్భంగా
మా శుభాకాంక్షలు
ఫ్యాషన్స్
లేడీ ఫైదరీకర్ ఎదుట.
బషీర్‌బాగ్. హైదరాబాద్.
(A.A.)

శ్రీ వినాయకచవితి
పండుగ సందర్భంగా
మా శుభాకాంక్షలు
ఫ్యాషన్స్ (ఎలక్ట్రిక్)
ఎలక్ట్రిక్ మైక్రోవేవ్స్
(A.A.)

హైదరాబాద్ రేసు 1971

24-8-71

28-8-1తేదీ మా పత్రికలో మెయిన్ యివెంట్ కింద "ఉదకమండ్ ప్లేట్ 8 సంవత్సరాల ఇండియన్ పర్లీన్‌కు"అని వున్నది లైను పొరపాటున ప్రచురించబడింది దాసరి బదులు "ఉదకమండ్ ప్లేట్" మాత్రమే అని సవరించి చదువుకోగలరు

(కుబు)

హైకోర్టు తీర్పు అమలు జరచకపోతే తిరిగి పతన్‌దార ఆందోళన

సమాఖ్య సర్వసభ్య సమావేశం హెచ్చరిక

హైదరాబాద్ ఆగస్టు 23

తెలంగాణ పాంతంలోని పతన్ ప్రభుత్వోద్యోగులకు పని అనులని ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ఇచ్చినతీర్పును రాష్ట్ర ప్రభుత్వం త్వరలో అమలుపరచకపోతే తిరిగి ఆందోళన ప్రారంభించవలసిరాగలదని నిన్న ఇక్కడ జరిగిన తెలంగాణ పతన్‌దార్ సేవ్ సిద్ధిసిరిడీల సమాఖ్య సర్వసభ్యసమావేశం ఒక తీర్మానంలో హెచ్చరించినది

హైకోర్టు తీర్పుకోసం ఎదురుచూసి న్యాయమని తీర్పులాగానే తప్పక అమలు పరచగలమని పూర్వపు రెవిన్యూమంత్రి శ్రీ పి వి రాజు రాష్ట్రవిధాననభలో చేసిన ప్రకటనను పతన్‌దార్ల సమాఖ్య తీర్మానంలో గుర్తు చేసింది

ఇసామియా బజార్ హైస్కూలు హెడ్‌మాస్టర్ బదిలీ లిపివేయాలి

విద్యార్థుల విజ్ఞప్తి

హైదరాబాద్ ఆగస్టు 23

ఇసామియాబజార్ ప్రధానోపాధ్యాయులు శ్రీ పి ఎల్ నర్సింహారావుని అన్యాయంగా బదిలీచేసారనీ, విద్యా సంవత్సరం మధ్యలో బదిలీచేయడంవల్ల ఈ పాఠశాల విద్యార్థులకు ఎంతో నష్టం వాటిల్లుతుందనీ అయన విద్యార్థుల సమస్యను అర్థం చేసుకొని విద్యార్థుల శ్రేయస్సు కొరకు కృషిచేసారనీ మంచి ఉపాధ్యాయులనీ, అందువల అయన బదిలీ ఉత్తర్వును ఉపసంహరించుకోవాలనీ విద్యార్థి సంక్షేమ కమిటి కార్యదర్శి శ్రీ ఎన్ చంద్రశేఖర్ ఒక ప్రకటనలో తెలియజేసారు

ప్రధానోపాధ్యాయుని బదిలీని అన్యాయమని కోరుతూ 25వ తేదీన రాష్ట్ర విద్యాశాఖ అధికారివద్దకు విద్యార్థులు ఊరేగింపుగా వెళ్లారని అయన పేర్కొన్నారు

ఉపాధికల్పన కార్యక్రమాలకు అనుమతించినట్టు

నిర్మల్ జిల్లా కలెక్టర్ శ్రీ మహమ్మదీ మహమూదలీ

నిర్మల్ జిల్లా కలెక్టర్ శ్రీ మహమ్మదీ మహమూదలీ నిన్న ఇక్కడ చెప్పారు

ఐదు వేల రూపాయలు అంతకన్న ఎక్కువ ఆదాయంగల పంచాయితీలు ఐదువందల రూపాయల మేరకు స్థానిక పనులకు ఉపాధికల్పన కార్యక్రమాలు చేపట్టవచ్చునని ఆయన అన్నారు.

వ్యవసాయకూలీలకు పని కల్పించవలసిందనీ భూకామందులకు పెద్ద రైతులను ఆయన కోరారు.

మరిపెడ మండలిలో జరిగిన సర్పంచుల సమావేశంలో పసంగిస్తూ శ్రీ మహమదలీ పై విషయం తెలిపారు.

సికిందరాబాద్ సాయంత్రం కళాశాల విద్యార్థి సంఘం ఎన్నికలు

సికిందరాబాద్ ఆగస్టు 23

సికిందరాబాద్ సాయంకాలకళాశాల విద్యార్థి సంఘం నూతన కార్యవర్గానికి ఈ క్రిందివారు ఎన్నికైనట్టు కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ పి ఎల్.ఎన్ శర్మ ఒక ప్రకటనలో తెలిపారు.

అధ్యక్షుడు శ్రీ పి యాదయ్య ఉపాధ్యక్షుడు శ్రీ ఏ ఎల్లెందర్‌బాబు ప్రధాన కార్యదర్శి శ్రీ జి ఇ అంజయ్య సంయుక్త కార్యదర్శి శ్రీ కె భాస్కరరావు

క్రీడాభూమి

మూడవ క్రికెట్ టెస్టు ఇండియా గెలిచే అవకాశం

లండన్ ఆగస్టు 23 (పి పి రాయిటర్

భారత, ఇంగ్లండ్ జట్ల మధ్య ఇక్కడ జరుగుతున్న మూడవ క్రికెట్ టెస్టు పోటీ నాలుగవరోజు లంచ్ సమయానికి భారతజట్టు మొదటిఇన్నింగ్స్‌లో 284 పరుగులు చేసి అంతా ఔటయ్యారు

ఆ తర్వాత బ్యాటింగ్ ప్రారంభించిన ఇంగ్లండ్‌జట్టు రెండవ ఇన్నింగ్స్‌లో 1-1 పరుగులు మాత్రమే చేసి అంతా అవుటయ్యారు ఇంగ్లండు జట్టుమొదటి ఇన్నింగ్స్‌లో 355 పరుగులుచేసిన విషయం పాఠకులకు విదితమే

ఇంగ్లాండు పై విజయం సాధించడానికి భారత జట్టు ఇంకా 178 పరుగులు చేయవలసిఉన్నది

అతర్వాతందవ ఇన్నింగ్స్‌బ్యాటింగ్ ప్రారంభించిన భారతజట్టు ఆట ముగిసే సమయానికి రెండవ వికెట్టుకోసానికి 76 పరుగులు చేసారు భారతజట్టు రేపంతా 97 పరుగులు సాధించిన ఈ టెస్టు గెలవగలుగుతారు

* * *

టెన్నిస్ ఛాంపియన్ షిప్

అఫ్ఘానిస్తాన్ పై ఇండియా గెలుపు

సింగపూర్ ఆగస్టు 23 (ఏ పి.ఎ ఎఫ్ పి)

సింగపూర్ ఎమెచూర్ ఆసియా టెన్నిస్ ఛాంపియన్ షిప్‌మెన్స్ సింగిల్స్‌పోటీలలో భారత క్రీడాకారుడు ఎస్ ఏ మీర్జాఅష్టని స్టాన్ క్రీడాకారుడు ఉస్మాన్ సెరాజ్‌ను 6-1, 6-1, 6-0. స్కోరుతో ఓడించారు,

మోగీందర్‌సింగ్ నాయకత్వాన భారత ఒలంపిక్ జట్టు

న్యూఢిల్లీ ఆగస్టు 28 (పి.టి ఐ)

వచ్చేనెలలో మ్యూనిచ్‌లో జరిగే ఒలంపిక్ పోటీలలో పాల్గొనే తొమ్మిదిమంది భారత క్రీడాకారుల జట్టుకు షాట్ పుట్‌లో స్వర్ణపతకం గ్రహీత మోగీందర్‌సింగ్ నాయకత్వం వహిస్తారు

జమ్మూ కాశ్మీర్ నేషనల్ కాన్ఫరెన్సు ప్రతిపక్షంగా కొనసాగే సూచన

శ్రీనగర్, ఆగస్టు 23 (పి టి ఐ)

కాంగ్రెస్‌నుంచి విలీనం కావాలన్న ప్రతిపాదనకు రాష్ట్రంలోని అధికార కాంగ్రెసు నుండి సరైన ప్రతిక్రియ రానందున మరి కొంతకాలం ప్రతిపక్షంగానే వ్యవహరించాలని జమ్మూ-కాశ్మీర్ నేషనల్ కాన్ఫరెన్సు నిర్ణయించుకున్నది

అయితే ముందు విలీనీకరణ ప్రయత్నాలకు స్వస్తి చెప్పినట్లుకాదని దాని అధ్యక్షులు శ్రీ బక్షిగులాం మహమ్మద్ పేరు పత్రికా గోష్ఠిలో ప్రకటించారు

నిన్న తన పార్టీ కార్యవర్గం సమావేశమైనది సమావేశంలో జరిగిన తర్జనలను నేడు శ్రీ బక్షిగులాం మహమ్మద్ పత్రికల వారికి వివరించారు.

విలీనీకరణ ప్రయత్నాల పట్ల కాంగ్రెస్‌ను అధ్యక్షులు శ్రీ జగజీవనరామ్ ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి సుముఖంగా ఉన్నప్పటికీ రాష్ట్ర నాయకత్వమే అడ్డు వస్తున్నదని బక్షి ఆరోపించారు.

నేడే కార్మిక శాఖల మంత్రుల సమావేశం

న్యూఢిల్లీ ఆగస్టు 28

ఈ నెల 24వ తేదీన ఇక్కడ కేంద్ర కార్మిక, పునరావాస శాఖల మంత్రి శ్రీ ఆర్ కె ఖాదిల్కార్ అధ్యక్షతన వివిధ రాష్ట్ర కార్మిక శాఖ మంత్రుల 22వ సమావేశం ప్రారంభం అవుతుంది రెండు రోజులపాటు జరిగే ఈ సమావేశంలో మూడు అంశాలతో కూడిన సంవిధానపు యంత్రాంగం ఏర్పాటుకు సంబంధించి కార్మికవ్యవహారాల జాతీయ సంఘంచేసిన సిఫారసులపై చర్చలు జరుగుతాయి

సంక్షేమ నిధుల ఏర్పాటు, పావిడెంట్ ఫండులో ఉద్యోగులు నెలనెలాదాచుకొనే సొమ్ము రేటును పెంచడం, ముదలైన విషయాలను కూడా ఈ సమావేశంలో పరిశీలించడం జరుగుతుంది

పారిశ్రామిక సంస్థలను మూసివేయడం వలన ఏర్పడుతున్న పరిస్థితి అందుకు సంబంధించిన ఇతర విషయాలు వివిధ రాష్ట్రాలలో ఉద్యోగ అవకాశాలను ఇతోధికంగా పెంచే దుకు ఉద్దేశించిన పథకాల అమలులో సాధించిన అభివృద్ధి ముదలైన అంశాలు కూడా ఈ సమావేశంలో చర్చకు వస్తాయి

ఎ.పి.సి.సి. సాంస్కృతికి స్కూలు స్కూట్రీ

హైదరాబాద్ ఆగస్టు 23

ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెసు కమిటి వారు నిర్వహించే సాంస్కృతిక పోటీలకై ప్రాథమిక స్కూటినీ 24 25 తేదీలలో గాంధిభవన్‌లో జరుగుతుంది హైదరాబాద్ మెదక్, నల్లగొండ నిజామాబాదు అదిలాబాదు గూడూరు సంగారెడ్డి పీసిలో పాల్గొంటారు

స్కూటినీకి శ్రీ బి కృష్ణంరాజు, శ్రీ సి హెచ్ శ్యామలరావు నిర్దేశకులుగా వ్యవహరిస్తారు

ముజీబ్ ప్రాణరక్షణకై ప్రపంచ దేశాలకు అంతర్జాతీయ సభ విజ్ఞప్తి

న్యూఢిల్లీ, ఆగస్టు 23 (పి టి ఐ

బాంగ్లాదేశ్ నాయకుడు షేక్ ముజీబుర్ రహమాన్ ప్రాణరక్షణకు ప్రపంచ దేశాలు పూనుకోవలసిందిగా టొరంటో (కెనడా)లో జరిగిన ఒక అంతర్జాతీయ మహాసభ అభ్యర్థించినది

ముజీబ్‌పై 'రహస్య విచారణ' అనేది "రూల్ ఆఫ్ లా" సిద్ధాంతానికి భిన్నం అని. తూర్పుబెంగాల్‌లో ఏర్పడిన సంక్షోభానికి శాంతియుత పరిష్కారాన్వేషణ అవకాశాలన్నీ అయనపై విచారణకు అమలుదేసే పమ్ము కాగలవనీ ఆగస్టు 19 నుండి 21 వరకు జరిగిన ఈమహాసభ ప్రకటించింది

తూర్పుబెంగాల్ ప్రజలకు అమోదయోగ్యమైన ఏ పరిష్కారమైనా శాశ్వత రాజకీయ పరిష్కారం కాలేదని పండితులు పార్లమెంటేరియన్లు మాజీ దౌత్యాధికారులు హాజరైన ఈ మహాసభ ఒక తీర్మానంలో పేర్కొన్నది

పరిస్థితి శాంతికి భంగకరంగా పరిణమించే ప్రమాదం ఉన్నది ఉపఖండంలోనే కాక ప్రపంచశాంతి కూడా భంగం అయిపోయే ప్రమాదం ఉన్నది అగరాశ్యాలు పాల్గొనే అవకాశం ఉన్నది అనేక హెచ్చరికలు చేసినప్పటికీ చివరికి సమితి ప్రధాన కార్యదర్శి ఉథాంట్ హెచ్చరించినా ప్రపంచదేశాలు ఉపేక్ష వహిస్తున్నాయని తీర్మానంలో పేర్కొన్నారు

పాకిస్తాన్ ప్రభుత్వానికి అన్ని రకాల సైనిక సహకారాను ఆర్థిక సహాయాలను వెంటనే నిలిపివేయాని ప్రపంచ దేశాలన్నింటినీ మహాసభ కోరింది

భారతదేశంలో తలదాచుకున్న బాంగ్లాదేశ్ శరణార్థులకు సహకరించవలసిందిగా కూడా ప్రపంచదేశాలు ప్రభుత్వాలను ఈ మహాసభ అభ్యర్థించినది

పాకిస్తాన్‌కు సహాయం పడడం "జాతీయ ఉద్యమాని కేద్రోహం"

బంగ్లాదేశ్ పట్ల చైనా వైఖరిపై మార్క్సిస్ట్ పార్టీ విమర్శ

బెంగుళూరు, ఆగస్టు 23 (యు ఎన్.ఐ)

బంగ్లాదేశ్ ఉద్యమాన్ని అణచివేయడానికి పిలుగా పాకిస్తాన్ సైనిక నాయకులకు చైనా సహాయ పడడం 'జాతీయోద్యమానికి తీరని ద్రోహం' చేయడమేనని మార్క్సిస్ట్ కమ్యూనిస్ట్ పార్టీ పోలిట్ బ్యూరో విమర్శించినది.

ప్రపంచ సోషలిస్ట్ ఉద్యమానికి వాని కింగా స్నేహపూర్వ వాదులతోటి పెట్టుబడిదారులతోటి సమధాన పడడానికి తమ స్వప్రయోజనాలకోసం రష్యా, చైనాలు రెండు యత్నిస్తున్నప్పటికి తీసినంత బంగ్లాదేశ్ సమస్య విషయంలోనైనా చైనావలె రష్యా వ్యవహరించలేదనీ, దానిలో అంటిని ఒకే త్రాడున కట్టే పీలులేదనీ పొలిట్ బ్యూరో అభిప్రాయపడినది

రష్యాతో కదుర్చుకున్న ఒడంబడిక ఏవిధంగాను బంగ్లాదేశ్‌ను గుర్తించడానికి అడ్డురాదనీ. ఆ విధంగా భావించడమే ఆశ్చర్యకరమనీ మార్క్సిస్ట్‌పార్టీ కార్యదర్శి శ్రీ సుందరయ్య అన్నారు

పెట్టుబడిదారీ ఆర్థిక వ్యవస్థ వల్లనే దార్ సంక్షోభంలో చిక్కుకున్నదనీ. ఈ పరిస్థితివల్ల మన ఎగుమతులు దెబ్బతినగలవనీ. అమెరికాఒత్తిడిని ప్రభుత్వం ఏ విధంగా ఎతిఘటించగలదో వేచిచూడవలసిఉన్నదనీ అయిన చెప్పారు

నగరంలో నేడు

వివిధ రకయిలల అరసులవల్ల సరసన తలపడానికి సాయంత్రం ఆరుగంటలకు టొగ్గులకుంట సారస్వత్ పరిషత్ హాలులో జరిగే సభలో తాపీ ధర్మారావు పాలాల గోపాలకృష్ణయ్య ఇంద్రసేనారెడ్డి, అమోల్‌రామ్, లక్ష్మీదాస్ కడియాల గోపాలరావు పసంగిస్తారు

* * *

సాయంత్రం 6గంటలకు గాంధీభవన్ ప్రక్కన హైస్కూలు అవరణలో మక్దూమ్ ద్వితీయవర్ధంతిసభ డాక్టర్ రాజబహదూర్ గౌడ్, పీర్ అహ్మద్ అలీఖాన్, ప్రతాప్ కిశోర్, వి.ఎస్. స్వామి పసంగిస్తారు.

* * *

సికిందరాబాదు పాడర్‌బజ్ సిలోనినత్య నారాయణ మందిరంలో సాయంకాలం 4 నుండి 8 వరకు గణేశ భజన, గణేశ సహస్రనామం, శ్రీ శిష్టా సత్యనారాయణ పసంగం.

* * *

నారాయణ గూడ వై. ఎం సి ఎ హాలులో సాయంకాలం 6-16 గంటలకు రైల్వే చీఫ్ ఇంజనీర్ శ్రీ సి, శ్రీనివాసరావు అధ్యక్షతన సంగీత కార్యక్రమంలో భాగంగా శ్రీమతి అమృతవల్లి సుందరం గాత్ర కచేరీ జరుగుతుంది ఆర్ రామతందర్ వయోలిన్, బి యల్ నరసింహం మృదంగం వాయిస్తారు

* * *

బొలారం డవటన్ రోడ్డులోని శివాలయంలో మధ్యాహ్నం 8గంటలకు శ్రీ గణేశ స్థాపన, నటరాజ కళానమితివారి తరపున రాత్రి భజన జరుపుతారు

రైల్వేఅకౌంట్స్ ఆఫీస్ ఎదుట గల శ్రీ పాండురంగ స్వామి ఆలయంలో ఉదయము 10 గంటలకు సామవేద ఉపాకర్మ శ్రీ నాగరాజ శాస్త్రి నిర్వహిస్తారు

ఈ సందర్భంలోనే సామవేద బోధన తరగతులను ప్రారంభిస్తారు.

పశ్చిమ హైదరాబాద్ తాలూకా పతన్‌దార్ల సంఘం కార్యవర్గం

హైదరాబాద్ ఆగస్టు 23

పశ్చిమ హైదరాబాద్ తాలూకాలోని తెలంగాణా పతన్‌దార్ల సేత్సంధిత నీరదీల సంఘం సర్వసభ్య సమావేశం ఈ నెల 21వ తేదీన నగరంలోని కేంద్ర కార్యాలయంలో శ్రీ కె. కేశవరావు అధ్యక్షతన జరిగింది.

క్రిందివారు నూతన కార్యవర్గ సభ్యులుగా ఎన్నికైనారు

శ్రీయుతులు బి వెంకటనారాయణ (అధ్యక్షుడు) టి మల్లారావు (ఉపాధ్యక్షుడు) టి రంగయ్య (కార్యదర్శి) టి జీతయ్య (కోశాధికారి)

రేపు డాక్టర్ హరిశ్చంద్ర వియన్నా పయనం

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 23

ఉస్మానియా వైద్యకళాశాల ప్రిన్సిపాల్, పేథియాటిక్ విభాగం అధిపతి నిలోఫర్ ఆస్పత్రిలోని శిశు ఆరోగ్య సంస్థ చీఫ్ పేథియాటిషన్ డాక్టర్ హరిశ్చంద్ర ఈ నెలాఖరులో వియన్నాలో జరిగే 18వ అంతర్జాతీయ శిశువైద్య నిపుణుల మహాసభకు హాజరుకావడానికై ఈ నెల 26న హైదరాబాద్‌నుండి బయలుదేరుతారు

ఈనెల 28న వియన్నాలో జరిగేమహాసభకు ఆయన అధ్యక్షత వహిస్తారు శిశు వైద్యవిద్యపై జరిగే రౌండు టేబుల్ సమావేశంలో భారతదేశ సంపూర్ణ ప్రతినిధిగా ఆయన పాల్గొంటారు.

ఆసియా, ఆఫ్రికా దేశాలలో విపరీతంగా వ్యాపించియున్న అమోబియాసిస్ అను ఉదరవ్యాధి రోగనిదానం, చికిత్స గురించిన గోష్ఠిలో ఆయన పసంగిస్తారు. శాస్త్రరంగంలో తాను జరిపిన పరిశోధనలకు సంబంధించిన రెండు నివేదికలను సమర్పిస్తారు

వియన్నా సభలకు హాజరయినతర్వాత డాక్టర్ హరిశ్చంద్ర బ్రిటన్, తదితర ఐరోపాదేశాలతో సహా జినీవాలో జరిగిన ప్రపంచ ఆరోగ్య సంస్థసమావేశాలకు హాజరయ్యారు అతర్వాత ఇజ్రాయిల్‌ను సందర్శించి వచ్చేనెల 28న తిరిగి హైదరాబాద్ చేరుతుంటారు.

హైదరాబాద్ రేసులు 1971
మంగళవారం 24-8-71
పైన పేర్కొన్న తేదీన మరియు 7 రేసులు వున్న రోజుల్లో తనలా 4 వ రేసులో నిర్వహించబడును.
జాక్‌పాట్ 2 4 5 6, 7 రేసులు
ట్రిబుల్ యివెంట్ 5 6, 7 రేసులు
(SABA)





రహత్

ప్రతిరోజూ ఉదయం 10.30గం

వారసత్వం

తా: ఎన్. టి రామారావు, అంజలి
రేలంగి

8వ సంయుక్త వారం

వసంత్
హైదరాబాద్
రోజూ 2.30, 6.30 9.30.
లక్ష్మి-వరంగల్
నటరాజ్ అంబే
మహబూబ్‌నగర్ అమ్మం

11వ సంయుక్త వారం

వెంకటేశ
హైదరాబాద్
రోజూ 2-30, 6-00 9-30.
నాగేశ్వరటాకీసు నాజ్‌టాకీస
కొత్తగూడెం కామారెడ్డి

Prabhat

24, 25, 26 తారీఖులు
నేడు ఉదయం 11.30 ఆట

పెంపుడు కూతురు

ఎన్. టి రామారావు జానకి, దేవిక, నూరనాథ్ రేలంగి రమణారెడ్డి, అంజలి
సూర్యకాంతం

అపూర
లాల్‌దర్వాజ హైదరాబాద్
24, 25 26 తారీఖులు
ఉదయం 11.30 గం

"సుగుణ సుందరి కథ"

తా: కాంతారావు, రామకృష్ణ, దేవిక, విజయలలిత.

బాలాజి-ముషీరాబాద్

24, 25 26 తారీఖులు
ఉదయం 11 00 గం

'సవతి కొడుకు'

తా: ఎన్ టి రామారావు జానకి, రేలంగి

KALPANA
THEATRE DELUXE

24. 25. 26 తారీఖులు
ఉదయం 11-30 ఆట

సతీ సావిత్రి

తా: ఎ. నాగేశ్వరరావు ఎస్. వరలక్ష్మి, ఎస్. వి. రంగారావు రేలంగి.

6వ సంయుక్తవారం

బంగారు కుటుంబం

అంజలి, గుమ్మడి, కృష్ణ. రాజశ్రీ.
విజయనిర్మల, రామకృష్ణ
రోజూ 3 ఆటలు: 8.00, 6.30, 9-30
సాగర్ అలంకార్
హైదరాబాద్ సికిందరాబాద్
నవీన్-వరంగల్
ప్రభాత్ ఆశోక్
అమ్మం మహబూబ్‌నగర్
—శ్రీ శారద ఫిల్మ్స్ రిలీజ్

ఆగస్టు 27 శుక్రవారం మ్యాట్నీతో గొప్ప
పునః ప్రారంభం
విజయా వారి మిస్సమ్మ దర్శకత్వం: ఎల్. వి. ప్రసాద్ నిర్మాత: నాగిరెడ్డి, చక్రపాణి
తా: ఎన్. టి రామారావు, ఎ. నాగేశ్వరరావు, ఎస్. వి రంగారావు, సావిత్రి, జమున, రేలంగి వగైరా.
సాగర్-హైదరాబాద్
రోజూ 3 ఆటలు: 2-30, 6-00, 9-30 గం.
శేషనేని ఫిల్మ్స్

ఆగస్టు 27 తేదీ మధ్యాహ్నం 12-30 కు విడుదల
టోస్టా ఎంటర్‌ప్రైజస్
మేరా గావ్ మేరా దేశ్
ఈస్ట్‌మన్ కలర్)
సంగీతం
లక్ష్మీకాంత్ ప్యారేలాల్
ఆశాపారేఖ్. ధర్మేంద్ర, లక్ష్మీఛాయా
వినోద్‌ఖన్నా, అజిత్‌సేన్, మోహన్‌బోటి
మన్‌మోహన్ ఆగా.

విక్రాంతి శామ్
హైదరాబాద్ హైదరాబాద్
సుధ నటరాజ్
షాలిమార్ సికిందరాబాద్
శుక్ర, శని ఆదివారాలు రోజూ 4 ఆటలు
మ: 12-00, 3-00, 6-30, 9-30 గం
రేపే అడ్వాన్స్ బుకింగ్
విక్రాంతి: ఉ: 11-00 నుండి 1-00 సా: 4-00 నుండి 7-00 గం
శామ్, సుధ: ,, సా: 4-00 నుండి 6-00 గం
నటరాజ్: నేటినుండి ఉ: 11-00 నుండి 1-00 గం. మరియు ఆటల వేళల్లో
సిండె ఎంటర్ ప్రైజస్ రిలీజ్

ప్రకాశం పంతులు శతజయంతి ఉత్సవాలు ప్రారంభం

హైదరాబాద్ ఆగస్టు 23 (యు ఎన్ ఐ)

ఆంధ్ర కేసరిగా ప్రసిద్ధిపొందిన ఆంధ్ర రాష్ట్రం ఏర్పడిన తర్వాత ప్రథమ ముఖ్యమంత్రిగా రాష్ట్ర భవితవ్యాన్ని తీర్చిదిదిన స్వర్గీయ టంగుటూరు ప్రకాశం పంతులు శతజయంతి ఉత్సవాలు రాష్ట్రం అంతటా నేడు ఆయన జన్మదిన సందర్భంగా ప్రారంభమైనాయి

రాష్ట్ర ముఖ్య పట్టణమైన హైదరాబాదులో ఈ ఉత్సవాల ప్రారంభ కార్యక్రమంగా కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ వి సంజీవరెడ్డి విధానసభ భవనం ఎదురుగా పార్కులో ఉన్న ప్రకాశం పంతులు విగ్రహాన్ని పుష్పహారాలతో అలంకరించారు. ఆపార్కు నంతటినీ ఈ ఉత్సవ సందర్భముగా జండాలతో తోరణాలతో అలంకరించ జేశారు

ప్రకాశం పంతులు ప్రదర్శించిన దేశభక్తికి, త్యాగ భావనకూ పరాకాష్ఠకి రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి ఉత్సవంలో నివాళులర్పిస్తూ 10.20-10.30 మధ్యకాలంలో సైమన్ కమిషన్ ఏనాడేశానికివచ్చిన సమయంలో ప్రకాశం పంతులు బ్రిటిష్ సైనికులను ఎదురించిన చూపుతో చేతనైతే నన్ను తుపాకులో కాల్చండి నూరాం అంటూ వారినినవాలు చేసిదిగ్భ్రమ చెందించారనీ, నాలుగుదశాబ్దాల కాలం ఆయన దేశానికి నిస్వార్థ సేవచేశారనీ చెప్పారు.

ప్రకాశంపంతులు జీవితం త్యాగమయమైనది ప్రాయువకుడు దేశానికై తన స్వార్థాన్ని త్యాగంచేయటం విషయంలో ఆయనను ఆదర్శంగా తీసుకోవలసి యుంటుంది అన్నారు మఖ్యమంత్రి

ప్రకాశం పంతులు సౌహార్దత్వంవల్లనే నేనే తో పేర్చుకున్నాను దాని వయోజనం పొందాను రాజకీయ కార్యక్రమాల నిర్వహణ విషయంలో ఆయన నాపై ఎప్పుడో అభిమానంచూపుతూనాకు సరియైన మార్గదర్శిగా వ్యవహరించారు అన్నారు ముఖ్యమంత్రి

శ్రీ సర్వార్థ తన ప్రవచనంలో ప్రకాశం పంతులుకు జోహారులర్పిస్తూ రాష్ట్రంలోని లక్షలాది కాంగ్రెస్ కార్యకర్తలందరూ తనవలనే ఆయనకు తమ అంజలులర్పిస్తున్నారనీ, అధికారంలో ఉన్నవారు ఇతరులందరూ ఆయనచూపిన ఆదర్శాన్ని అనుసరిస్తాం అని ప్రకటించారు.

నిక్సన్‌యుద్ధవిధానాలపై హనోయ్ విమర్శ

టోకియో ఆగస్టు 23 (ఎ పి)

తన యుద్ధపు ఎదుగదలకై కమ్యూనిస్టు ప్రపంచాన్ని అమెరికా అధ్యక్షుడు నిక్సన్ రెండుగా చీల్చదలుస్తున్నాడని ఉత్తర వియత్నామ్ విమర్శించినది

ఉత్తర వియత్నామ్ అధికార వార్తా పత్రిక ఎన్‌హాన్‌దాన్ ప్రచురించిన ఒక వ్యాసంలో నిక్సన్ రాజనీతిని పరిపాలనా విధానాలను విమర్శించినది. తమ పైనా పర్యటన సందర్భంలో నిక్సన్ ఇండో చైనాకు సంబంధించి ఏదైనా శాంతి ఒప్పందాన్ని రూపొందించితే హనోయ్ దానిని అమోదించబోదని ఈ పత్రిక పేర్కొన్నది

వియత్నాంలావోస్ కంబోడియా ప్రజలు తమ జాతీయతను సంరక్షించుకొనదలస్తున్నారని వారి ఐక్యతను ఎవరుకూడా విచ్ఛిన్నం చేయలేరని ఈ పత్రిక భావించినది

ఆకాశవాణి

బుధవారం 25-8-71

హైదరాబాద్-ఏ

ప్రసారము 1

ఉ: 6-00 వందేమాతరం. 6-02 ఆంగ్లములో వార్తలు 6-04 మంగళధ్వని కార్యక్రమ వివరణ 6-10 భక్తిరంజని 6-40 నూతనముకావలి 7-02 ఆంగ్లంలో వార్తలు 7-04 కార్యక్రమవివరణ 7-05 తెలుగులో వార్తలు 7-15 గానసుధ రాధ జయలక్ష్మి 7-45 నగరవాణి 8-00 హిందీలో వార్తలు 8-10 ఆంగ్లములో వార్తలు 8-20 నేతి శ్రీరామశ్మశ్రు వయులిన్ 9-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి

ప్రసారము 2

మ: 1-45 ఉన్నత పాఠశాలలకు విజ్ఞానశాస్త్ర పాఠము 10వ తరగతికి శ్రీ లోహిత్ అవసరము రూపకం రచన: ఐ వి రమణారావు 12-05 చిత్రసీమ 12-20 హిందీ పాఠము 12-30 తెలుగులో వార్తలు 12-40 కార్మికులకార్యక్రమము 1-10 వార్తాగోష్ఠి 1-30 మహిళాసమాజం 2-00 ఆంగ్లంలో వార్తలు 2-10 వాతావరణ సూచన, చిత్రసీమ 2-30 ప్రసార సమాప్తి.

ప్రసారము 3

సా: 5-30 విజయవాడ వలె 5-55 ప్రసార విశేషాలు 6-00 ఆంగ్లములో వార్తలు 6-05 ప్రాంతీయ వార్తలు 6-15 ఉర్దూలో వార్తలు (హైదరాబాద్, కడపలు మాత్ర మే) 6-25 వ్యవసాయ దాదులకు వార్తాప్రసారం 6-31 ఇల్లూ వాకిలి 7-00 అనగ అనగ కథాని క (పిల్లలకు) 7-15 తెలుగులో వార్తలు 7-15 ఇల్లూ వాకిలి 7-30 చిత్రసీమ 7-45 నాటిక (విజయవాడ నుండి రిలే) 8-15 నేతి శ్రీరామశర్మ: వయులిన్ 8-45 హిందీలో వార్తలు (కడపమాత్రం) 9-00 ఆంగములో వార్తలు 9-15 చిత్రసీమ 9-30 జాతీయ కార్యక్రమం (ఢిల్లీ నుండి రిలే) 9-45 మళ్ళీ విందాం 10-55 వాతావరణ సూచన. జనగణమన ప్రసార సమాప్తి.

హైదరాబాద్-బి

217.4 మీ (1380 కిలో సై)

ప్రసారము 1

ఉ: 6.30 వందేమాతరం, మంగళధ్వని కార్యక్రమ వివరణ 6-40 ఈశ్వర అల్లా తేరేనామ్ 7-00 హిందీలో వార్తలు 7-02 విరామసంగీతం 7-05 యువవాణి 8-50 ఉర్దూలో వార్తలు 9-00 పిల్మ్‌గానే 9-30 ప్రసార సమాప్తి

ప్రసారము 2

మ: 2-00 వాద్య సంగీత్ 2-1 హిందీలో వార్తలు 2-20 పిల్మ్‌గానే 2-30 ఉన్నత పాఠశాలలకు (ఉర్దూ) 2-50 వాద్య సంగీత్ 3-00 హిందీలో వార్తలు 3-02 ప్రసార సమాప్తి.

ప్రసారము 3

సా: 5-30 యువవాణి. 6-05 హిందీలో వార్తలు 6-10 యువవాణి 7-00 హిందీలో వార్తలు 7-02 యువవాణి 7-45 హిందీలో వార్తలు 7-50 యువవాణి 8-00 హిందీలో వార్తలు 8-02 విరామ సంగీతం 8-05 తన్నద కార్యక్రమము 8-35 సుగం సంగీత్ 8-45 హిందీలో వార్తలు 9-00 పిల్మ్‌గానే 9-15 ఉర్దూలో వార్తలు 9-30 ఉర్దూలో కార్యక్రమము 10-30 జనగణమన, ప్రసార సమాప్తి.

శరణార్థుల అదనపు భారం ఉన్నా దేశంలో ఆహారకొరత ఏర్పడదు

ఇండోర్ ఆగస్టు 23 (పి టి ఐ)

70 లక్షలమంది బంగ్లాదేశ్ శరణార్థులు మన దేశానికి వచ్చి చేరినప్పటికీ ఆహార రంగంలో ఎటువంటి క్లిష్టపరిస్థితిని ప్రభుత్వం ఎదుర్కొనడంలేదని కేంద్ర ఆహార శాఖ సహాయ మంత్రి శ్రీ ఏ పి షిండే నిన్న ఇక్కడ అన్నారు

కేంద్రంవద్ద 80 లక్షల టన్నుల ఆహారధాన్యాల నిలవలుఉన్నట్టు ఆయన చెప్పారు

70 లక్షల శరణార్థులకు ఆహారం సరఫరా చేయడానికి సంవత్సరానికి ఎనిమిది లక్షలటన్నుల ఆహారధాన్యాలు అవసరం కావచ్చునని ప్రభుత్వం అంచనా వేసిందని విలేకరులతో మాట్లాడుతూ ఆయన అన్నారు

అంతకుముందు శ్రీ షిండే ఆహార ధాన్యాల పంపిణీ వ్యవస్థ పటిష్టపరచడానికి పాటుపడవలసిన అవసరం ఉన్నదని పార్టీలోతన వాదం చేసారు.

ఇజ్రాయిల్ లిరెన్సీవిలువ ఇరవై శాతం తగ్గింపు

జరుసలేమ్, ఆగస్టు 23 (ఎ.పి

ఇజ్రాయెల్ తమ కరెన్సీ "లిరా" విలువను ఇరవై శాతం తగ్గించినది

లిరా విలువ తగ్గించిన అనంతరం ఇప్పుడు ఒక డాలరుకు 4.20 లిరాలు సమానము పూర్వం ఒక డాలరుకు 4.50 లిరాలు లభించేవి

ఇజ్రాయెల్ తమ కరెన్సీ విలువ తగ్గించడంతోపాటు ధరల అదుపునకుకూడా గట్టి చర్యలను తీసుకుంటున్నది. కొన్ని వస్తువులను వేయబోమని ప్రజలకు వాగ్దానమిచ్చింది

లిరావిలువ తగ్గించముందు ఇజ్రాయెల్ మంత్రి మండలి బాలుగు గంటలపాటు సమావేశమైనది. అమెరికా డాలరు విలువను బట్టి ఎప్పటికప్పుడు ఇతర దేశాల కరెన్సీలో తన నాణెం మారకంరేటును నిర్ణయించుకుంటామని ఇజ్రాయెల్ ఆర్థిక మంత్రి తెలిపారు

'ఎస్సో' కర్మాగారంలో యంత్రాల పూర్తి శక్తి మేరకు చమురు శుద్ధి

బొంబాయి. ఆగస్టు 23 (యు ఎన్ ఐ)

ఎస్సో కంపెనీకి చెందిన చమురుశుద్ధి కర్మాగారంలో యంత్రాలన్నీ పూర్తి శక్తిమేరకు పని చేస్తున్నాయనీ, ఈ కర్మాగారంలో వినియోగించకుండా ఉన్న యంత్రాలను వినియోగించి ఇంకా హెచ్చుగా క్రూడ్ ఆయిల్‌ను శుద్ధి చేయాలన్న ప్రభుత్వఅభ్యర్థనను ఎస్సో కంపెనీ తిరస్కరించిందన్న వార్త నిజం కాదనీ ఎస్సో కంపెనీ ప్రతినిధి ఒకరు ప్రకటించారు

ట్రాన్స్‌పోర్ట్ హమాల్స్ యూనియన్

హైదరాబాద్. ఆగస్టు 23

అన్‌సర్వీస్ రోడ్ వేసి ట్రాన్స్‌పోర్ట్ హమాల్స్ యూనియన్ నూతన కార్యవర్గానికి ఎన్నికైనవారు ఎన్నికైనవారు

అధ్యక్షుడు శ్రీ యస్ ఆర్ ఎల్లేశ్ ఉపాధ్యక్షుడు శ్రీ మహమ్మద్ సాబిర్ ప్రధాన కార్యదర్శి శ్రీ మహమ్మద్ జమీరుద్దీన్. కార్యదర్శి శ్రీ అబ్దుల్ సత్తార్ కోశాధికారి శ్రీ అబ్దుల్ రహమాన్

శిశు సంక్షేమ మండలికి రాజీనామా పిలాశం

హైదరాబాద్ ఆగస్టు 23

ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర శిశు సంక్షేమ మండలి పర్యవేక్షిస్తున్న పథకాలకు సంబంధించిన పనులు పునరావాస పథకానికి నిధులు ధర్మ సంస్థలు వారు ఇవ్వవలసిన డబ్బు ఇవ్వకపోవడం వల్ల తాను రాజీనామా చేస్తున్నట్టు శ్రీ పిలాశం పత్రికా ప్రకటన విడుదల చేసారు

సుదర్శన్-(ఎయిర్‌కూల్డ్) (హైదరాబాద్)

24, 25, 26 తారీఖులు
ఉదయం 11-30 గం

'మంగమ్మ శపథం'

తా: ఎన్ టి రామారావు జమున ఎల్ విజయలక్ష్మి రేలంగి, గిరిజ.
స్త్రీలకు ప్రత్యేక స్థానం కలదు 60 పైసలు

17వ సంయుక్త వారం

జమునీ సమర్పించు
మధు మువీస్ వారి

"కళ్యాణ మంటపం"

కాంచన శోభన్‌బాబు
అంజలి, గుమ్మడి రాజబాబు, జగయ్య
దీపక్
హైదరాబాద్
ఆటల సమయాలు: 3-00, 6-15, 9-30

1-9-71 నేడేన గొప్ప విడుదల
కడుపుబ్బనవ్వించే అత్యుత్తమ హాస్యరస చిత్రం

బస్తీ బుల్ బుల్

విజయలలిత. విజయచంద్ర. ప్రభాకరరెడ్డి, త్యాగరాజు, చలం. సంధ్యారాణి
దర్శకత్వం జి వి.ఆర్. శేషగిరిరావు సంగీతం: కోదండపాణి
సుదర్శన్ కమల్ చిత్రాయ్
హైదరాబాద్ హైదరాబాద్ సికిందరాబాద్
త్వరలో సరోజ్-వరంగల్
శ్రీ పద్మ పిక్చర్స్ రిలీజ్

వినాయక చవితి శుభాకాంక్షలు

27-8-71 నుంచి

పద్మశ్రీ పిక్చర్స్
తిరుపతి లడ్డూ
కలర్
నాగేశ్వరరావు-వాణిశ్రీ
దర్శకత్వం
వి. ప్రత్యగాత్మయ్య B.A.
నిర్మాత
వి. వెంకటేశ్వర్లు

అతిత్వరలో
శ్రీమద్దాలయా మూవీస్
మైనాగాళ్లకు మైనాగాడు
కలర్
కృష్ణ-విజయనిర్మల. నాగభూషణం
దర్శకత్వం: కె. యస్. ఆర్. దాసు
నిర్మాత
జి. ఆదిశేషగిరిరావు

ప్రార్థనా ఆర్ట్ పిక్చర్స్
మాతురు కోడలు
శోభన్‌బాబు-విజయలలిత
అంజలి. రాంమోహన్
దర్శకత్వం: లక్ష్మీదీపక్
నిర్మాతలు: అట్లూరి పూర్ణచంద్రరావు
యం. చంద్రశేఖర్

శ్రీలక్ష్మీగణేష్ పిక్చర్స్
సమర్పించు
తిండిపోతు రాముడు
కె. ఆర్. విజయ
ఆనోజ్. గణేశన్

చిలకమ్మ సమర్పించు
అమృతా ఫిలిమ్స్
చెల్లెలికాపురం
శోభన్‌బాబు వాణిశ్రీ
నాగభూషణం మిశమాల
దర్శకత్వం: కె. విశ్వనాథ్
నిర్మాతలు. కె. కృష్ణస్వామి
A. సూర్యనారాయణ

డి. బి. ఎన్ వారి
ప్రొడక్షన్ నెం 4
కృష్ణ-వాణిశ్రీ
దర్శకత్వం
వి. రామచంద్రరావు
నిర్మాత
డి. బి. నారాయణ

శ్రీసంజీవి మూవీస్
నీతి నిజాయితీ
కాంచన. నాగభూషణం
ఉమ్మడి
దర్శకత్వం: ఎస్. త్రినివాసరావు
నిర్మాత
H.V. సంజీవరెడ్డి

చలం సమర్పించు
శ్రీరమణ చిత్ర
ప్రొడక్షన్ నెం 3
చలం మీ
దర్శకత్వం
D.N. ఆంజనేయులు

విశ్వజ్యోతి పిక్చర్స్
ప్రొడక్షన్ నెం 1
సావిత్రి-బి. సరోజాదేవి
హరనాథ్
దర్శకత్వం: మూపురం సూర్యారావు
నిర్మాత
వి. రాజేంద్రకుమార్

విజయవంతంగా నడుస్తోంది!
త్రీ కళ్యాణాలయా
భలే పాప
నిర్మాత వాసంతి B.A.
దర్శకత్వం
K. కాంప్రకాశరావు

త్రీ ఫిలిమ్స్
విజయవాడ
గుంటూరు-సికింద్రాబాద్

ఆగస్టు 27 తేదీ నుండి నిర్బంధ పనులకై ఆదేశం

(ఆంధ్రభూమి విలేకరి)

ఏలూరు, ఆగస్టు 23

పశ్చిమ గోదావరి జిల్లాలో వర్షాభావం కారణంగా కరువుపరిస్థితులు ఏర్పడినందువల్ల ప్రజల సహాయ కార్యక్రమాలను వెంటనే ప్రారంభించటానికై పంచాయతీ రాజ్ సంస్థలలో గ్రామాభివృద్ధి పథకాలకై మంజూరై ఉన్న నిధులను వాడుకొనవలసిందిగా నిన్న ఇక్కడికివచ్చిన రెవిన్యూ బోర్డు ప్రథమ సభ్యుడు శ్రీ భగవాన్‌దాస్ అధికారులకు ఉద్బోధ చేశారు

కరువు నివారణకై ఇప్పటికి 3 లక్షలు మంజూరు అయింది. అంతే మొత్తం తక్కావీ ఋణాలద్వారాకూడా లభిస్తుంది మంచినీటి బావుల్ల లోతు చేయటానికై మరో లక్షకూడా మంజూరయింది

జిల్లా కలెక్టర్ శ్రీ ఎస్. ఆర్. గోవిందరాజన్ ఈ సందర్భంగా మాట్లాడుతూ జూలై, ఆగస్టు నెలల్లో 30 శాతం వర్షాలు మాత్రమే పడ్డాయనీ వర్షాభావం కారణంగా జిల్లాలో 2 లక్షల ఎకరాల వల్లపు పొలాలు సాగుచేసే వీలులేకపోయిందనీ, ఈ కారణంగా 20 కోట్ల మేరకు నష్టం కలుగుతుందనీ, 6 లక్షల మంది రైతులకు ఈ నష్టం కలిగిందనీ, 2 లక్షల మంది వ్యవసాయ కూలీలకు ఉపాధిలేకుండా పోయిందనీ, ఈ పరిస్థితిని మెరుగు పరచటానికై 8 లక్షల వ్యయంతో సహాయ కార్యక్రమాలు నిర్వహించవలసియుందనీ తెలియజేశారు

నాగభూషణంపట్నాయక్ మరణశిక్ష రద్దుకై రాష్ట్రపతికి విజ్ఞప్తి

నెల్లూరు, ఆగస్టు 23 (పి టి ఐ)

ప్రస్తుతం రాజమండ్రి జైలు నిర్బంధంలో ఉన్న యువకుడు నక్సలైట్ నాయకుడు నాగభూషణంపట్నాయక్ మరణ శిక్షను రద్దుచేసి కారాగార శిక్ష విధించవలసిందిగా విజ్ఞప్తిచేస్తూ, నెల్లూరులోని ప్రముఖ స్వాతంత్ర్య యోధుడు, రాష్ట్ర ఆదివాసి సేవక్ సంఘ్ అధ్యక్షుడు శ్రీ వి. రామయ్య రాష్ట్రపతికి, ప్రధాన మంత్రికి, కేంద్ర హోంమంత్రికి టెలిగ్రాములు పంపారు.

Printed by K. R. Pattabhiram, B.A. for the Proprietors of The Deccan Chronicle Press, 36, Sarojini Devi Road, Secunderabad. Managing Editor & Publisher: K. R. Nandagopal, L.M.E.R. Editor: Gora Sastry.